ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రాయితీని వినియోగించుకోవాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్

సూర్యాపేట టౌన్, మార్చి 12: రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రాయితీ కల్పిస్తున్నదని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్‌పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు రాయితీని మినహాయిస్తూ వెంటనే ల్యాండ్ రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన ప్రొసిడింగ్‌లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అన్ని మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. చెరువులు, నీటి వనరులకు సమీపంలో కనీసం 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు రెవెన్యూ, నీటిపారుదలశాఖ అనుమతులు తప్పనిసరి అని వివరించారు. ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ చార్జ్ కింద తీసుకుంటారని అన్నారు. 26-8-2020 నాటి వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ కలిగి గతంలో ఎల్ఆర్ఎస్ కోసం రూ.వెయ్యి చెల్లించిన వారు వెంటనే ఎల్ఆర్ఎస్ లాగిన్ ద్వారా ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, సబ్ రిజిస్ట్రార్ అంబేద్కర్, టీపీఓ సోమయ్య, టీపీఎస్ శశికుమార్, ఆర్ఓ కల్యాణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార లోపంతోనే టీబీ..

సూర్యాపేట: పోషకాహార లోపంతోనే టీబీ వస్తుందని, కాబట్టి పోషకాలతో కూడిన ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టీబీ రోగులకు పుడ్ బాస్కెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. టీబీ రోగుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ పథకం ప్రారంభించిందని తెలిపారు. మార్చి నెలకు సంబంధించి ఒక కిలో కందిపప్పు, అర కిలో నూనె, కిలో పల్లీలు, 3 కిలోల బియ్యం, 30 గుడ్లతో కూడిన ఫుడ్ బాస్కెట్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, డిప్యూటీ డీఎంహెచ్ఓ మనోరమ, డాక్టర్ నాజీయ, వెంకటపాపిరెడ్డి, డాక్టర్ రమ్య, డాక్టర్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి : ఎస్పీ నరసింహ

పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేట టౌన్, మార్చి 12: ఫిర్యాదులపై సత్వరమే స్పందించి వేగవంతమైన దర్యాప్తు చేయాలని ఎస్పీ కె.నరసింహ పట్టణ పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిసరాలు, పోలీసు స్టేషన్ నిర్వహణ, ఫిర్యాదుల నమోదును పరిశీలించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సీసీఎస్ విభాగాన్ని పరిశీలించి మాట్లాడారు. ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఆంజనేయులు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

హోలీ సంతోషంగా జరుపుకోవాలి..

సంతోషకర వాతావరణంలో హోలీని జరుపుకోవాలని ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరమని, ఇతరులకు ఇబ్బంది కలుగకుండా వేడుక జరుపుకోవాలన్నారు. ఎవరైనా గొడవలు పడినా, మహిళలను వేధింపులకు గురిచేసినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

టోల్ రుసుం మినహాయింపు కోసం రాస్తారోకో

చిల్లేపల్లి వద్ద రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష నాయకులు

నేరేడుచర్ల, మార్చి 12: మండలంలోని చిల్లేపల్లి టోల్‌గేట్ వద్ద నేరేడుచర్ల పట్టణ ప్రజల వాహనాలకు టోల్ రుసుం నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ గత కొంతకాలంగా అఖిలపక్ష నాయకులు ఆందోళనలు, విజ్ఞప్తులు చేస్తున్నా టోల్ యాజమాన్యం పట్టించుకోలేదు. దీంతో ఆగ్రహించిన అఖిలపక్ష నాయకులు బుధవారం చిల్లేపల్లి వద్ద మిర్యాలగూడ - కోదాడ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌ను స్తంభింపజేశారు. గత ఫిబ్రవరి 7న చిల్లేపల్లి మూసీ నది అవతలి వైపు ఆలగడప శివారులో టోల్‌గేట్ ఏర్పాటు చేశారు. అయితే, నేరేడుచర్ల నుంచి టోల్‌గేట్ ప్రాంతం వరకు కేవలం 5 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంది. నేరేడుచర్ల పట్టణ ప్రజలు నిత్యం మిర్యాలగూడకు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. నిబంధనల మేరకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల ప్రజలకు టోల్ రుసుం నుంచి మినహాయింపు ఇవ్వాల్సి ఉండగా యాజమాన్యం పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు అనేక సార్లు యాజమాన్యంతో మాట్లాడినప్పటికీ వినిపించుకోకపోవడంతో అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టారు.దీంతో పోలీసులు టోల్‌గేట్ యాజమాన్యాన్ని అఖిలపక్ష నాయకుల వద్దకు తీసుకొచ్చి స్థానిక వాహనాలకు టోల్ రుసుం నుంచి మినహాయింపు కల్పిస్తామని హామీ ఇప్పించారు. దీంతోనాయకులు రాస్తారోకోను విరమించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కొణతం చిన్నవెంకటరెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, నాగండ్ల శ్రీధర్, బచ్చలకూరి ప్రకాశ్, చందమళ్ల జయబాబు, ధూళిపాళ ధనుంజయనాయుడు, చిత్తలూరి సైదులు, చింతమళ్ల సైదులు, పేరబోయిన వీరయ్య, సరికొప్పుల నాగేశ్వరరావు, మర్రు శ్రీనివాసరావు, పాండునాయక్, సురేశ్, నాగయ్య, సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, కృష్ణమూర్తి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'కోదాడ పశువుల సంత అభివృద్ధికి కృషి'

కోదాడ టౌన్: కోదాడ పశువుల సంత అభివృద్ధికి కృషి చేస్తామని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపత మ్మసుధీర్ అన్నారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇక ప్రతి గురువారం గొర్రెల సంత ఉంటుందని తెలిపారు. సంతలో మౌలిక వసతులు, తాగునీరుతో పాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వైస్ చైర్మన్ షేక్ బషీర్, సెక్రటరీ రాహుల్, డైరెక్టర్లు వీరబాబు, సూర్యం, మల్లు వెంకటరెడ్డి, శ్రీను, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అమర్‌సింగ్, మణెమ్మ, అభిరామ్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

నాగారం పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచులు

హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో..

పెన్‌పహాడ్ పోలీసుల అదుపులో మాజీ సర్పంచులు

పెన్‌పహాడ్, మార్చి 12: పెండింగ్ బిల్లులను చెల్లించాలనే డిమాండ్‌తో మాజీ సర్పంచులు అసెంబ్లీకి ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా బుధవారం మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్ చేశారు. మండలంలో అరెస్ట్ అయిన వారిలో బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నెమ్మాది నగేశ్, షేక్ షరీఫ్, మామిడి వెంకన్న, కొండేటి సుధాకర్ ఉన్నారు.

ఆత్మకూర్.ఎస్: మండలంలో అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు ముక్కల పల్లి రవి, గుగులోతు లింగానాయక్, గంపల సతీశ్, శ్రీను, సానబోయిన సుధాకర్ తదితరులు ఉన్నారు.

నాగారం: మండలంలో వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు యారాల నర్సింహారెడ్డి, కుంటపల్లి సుధాకర్, కుంభం కరుణాకర్, షేక్ నాగుల్‌మీరా తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.

తుంగతుర్తి: మండల పరిధిలోని సూర్యాతండా మాజీ సర్పంచ్ యాకూనాయక్‌తో పాటు మాజీ సర్పంచులు మిట్టగాడుపుల అనుక్, శంకర్‌నాయక్, వెంకన్న తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

మఠంపల్లి: మండలంలో అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, పఠాన్ జాన్‌బీ, హఫీజ్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: మాజీ సర్పంచులు పత్తిపాటు నాగరాజు, షేక్ అలీ, గళ్ల సైదులు, అన్నెం కొండారెడ్డి, అద్దంకి సైదేశ్వరరావు తదితరులను అదుపులోకి తీసుకున్నారు.

పాలకవీడు: బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, గుడుగుంట్లపాలెం మాజీ సర్పంచు కిష్టపాటి అంజిరెడ్డి తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గరిడేపల్లి: మండలంలో మాజీ సర్పంచులు వీరంరెడ్డి శంభిరెడ్డి, కీత జ్యోతిరామారావు, త్రిపురం సీతారాంరెడ్డి, గాలి రామకృష్ణ, నాగిరెడ్డి, సుధీర్, భాస్కర్, అరవిందర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు.

ఆత్మకూర్.ఎస్ మండలంలో ..

గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో..

తుంగతుర్తిలో..

మఠంపల్లి: మాజీ సర్పంచును హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

వరిలో తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

● జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

కోదాడ రూరల్: అల్వాలపురంలో వరి పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

కోదాడ రూరల్, మార్చి 12: వాతావరణంలో రాత్రివేళ ఉష్ణోగ్రతలు తగ్గి చలి పెరగడంతో వరిలో తెగుళ్ల వృద్ధి ఎక్కువైందని, నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అల్వాలపురం గ్రామంలో వరి పొలాలను ఆయన పరిశీలించారు. అగ్గితెగులు, సుడిదోమ, కంపునల్లి తెగులును గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందులను, ఎరువులను రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ ఎల్లయ్య, మండల వ్యవసాయాధికారి పి.రజని, ఏఈఓ నగేశ్, రైతులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్: మండల పరిధిలోని మగ్దుంనగర్‌లో వరి పొలాలను జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. పొలాలు పొట్ట దశలో ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిచికారీ చేయాల్సిన మందులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి స్వర్ణ, ఏఈఓ ముస్తఫా, ప్రణయ్, రైతు కంచర్ల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులు.. ఆటోలకు జరిమానా

మునగాల, మార్చి 12: పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న ఆటోలకు పోలీసులు జరిమానాలు విధించారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో సరైన ధ్రువపత్రాలు లేకుండా, పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకొని వెళ్తున్న ఆటోలను ఆపి జరిమానాలు విధించారు. డ్రైవర్లకు, ఆటోల్లోని ప్రయాణికులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి జనాలను ఎక్కించుకుంటే కేసులు నమోదు చేసి ఆటోలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస రెడ్డి, గోపాల్‌రెడ్డి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

పాలకవీడు, మార్చి 12: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు నర్సింగ్ నరేశ్ తన సొంత ఖర్చులతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని వితరణ చేయగా, బుధవారం ఎంఈఓ కాటయ్య చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, స్వప్న, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

డిజిటల్ తరగతి గది ప్రారంభం

మండలంలోని యల్లాపురం ప్రాథమిక పాఠశాలలో పారిశ్రామికవేత్త తీగల నర్సిరెడ్డి దంపతులు రూ.లక్షన్నర వెచ్చించి ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని దాతలతో కలిసి ఎంఈఓ కాటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత నర్సిరెడ్డిని గ్రామ యువత, ఎంఈఓ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం యూసుఫ్ పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు..

నేరేడుచర్ల: నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు ముడుంబ రామానుజాచార్యులు జ్ఞాపకార్థం ఆయన సతీమణి మంగతాయారు వితరణ చేసిన రూ.10 వేల విలువైన పరీక్ష ప్యాడ్లు, కంపాస్‌లు, పెన్నులు, పెన్సిళ్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. హెచ్ఎం మధు, శ్రీనివాస్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, చల్లా ప్రభాకర్ రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, విశ్వనాథం, నాగార్జున పాల్గొన్నారు.

'డిజిటల్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలి'

నేరేడుచర్ల, మార్చి 12 రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలను దృష్టిలో పెట్టుకొని డిజిటల్ లావాదేవీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్ఎల్‌సీలు జగదీశ్, రాజశేఖర్‌రెడ్డి సూచించారు. నేరేడుచర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మేడారం గ్రామంలో డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపర్ల పేరుతో ఆన్‌లైన్‌లో వచ్చే లింక్‌లను ఓపెన్ చేసి మోసపోవద్దన్నారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా సమాచారాన్ని సోషల్ మీడియాలో పంచుకోవద్దన్నారు. డబ్బులు అడిగే అపరిచిత వ్యక్తుల కాల్స్, ఈ మెయిల్స్‌కు సమాధానం ఇవ్వొద్దని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సిద్ధార్థ, ఫీల్డ్ ఆఫీసర్ శంకర్, ఆఫీస్ అసిస్టెంట్ సైదులు, బ్యాంకు మిత్ర శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: సర్వారంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో డిజిటల్ చెల్లింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్, ఫీల్డ్ ఆఫీసర్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంటలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

మోతె, మార్చి 12: మండలంలోని రావిపహాడ్ గ్రామంలో ఎండి పంటలను రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకటరెడ్డి, నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీరు రాకపోవడంతో వరి పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని, ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టి నీటిని సరఫరా చేయాలని, లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, సోమగాని మల్లయ్య, బత్తిని వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ నాయకులు ఎలుగు మధు, చెగువేరా, గ్రామశాఖ కార్యదర్శి ఎర్రబోయిన మల్సూరు, రైతు సంఘం గ్రామ కార్యదర్శి దాసరి వెంకన్న, రైతులు కోట శేఖర్‌రెడ్డి, రమేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



వెంకట్రాంపురం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థులు

గరిడేపల్లి, మార్చి 12: మండల కేంద్రంలోని చైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులుగా విద్యార్థులు ఆకట్టుకున్నారు. హెచ్ఎం సుజాతవెంకటరెడ్డి, ఉపాధ్యాయులు సర్దార్‌నాయక్, పద్మ, రజని, రాధిక, శ్రీలత, భవాని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల్లో..

మండల పరిధిలోని వెంకట్రాంపురం, ఎల్‌బీ నగర్ ప్రాథమిక పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం సీహెచ్.కృష్ణయ్య, పి.వీరస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపకరణాల పంపిణీ

సూర్యాపేట అర్బన్, మార్చి 12: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతులమీదుగా బుధవారం దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. జిల్లా సమ్మిళిత విద్యా సమన్వయకర్త రాంబాబు, హెచ్ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

కోదాడ రూరల్, మార్చి 12: కోదాడ పట్టణ నూతన సీఐగా కె.శివశంకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన సీఐ రాము హైదరాబాద్ కమిషనరేట్‌కు బదిలీపై వెళ్లగా, నల్లగొండ పీసీఆర్ నుంచి బదిలీపై శివశంకర్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు.

వ్యక్తికి గాయాలు

గరిడేపల్లి, మార్చి 12: మండలంలోని సర్వారం- గానుగబండ రహదారిపై బుధవారం బైక్ అదుపుతప్పి కిందపడడంతో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పూజారి రామ్‌సింగ్ అనే వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు రామ్‌సింగ్‌ను 108 అంబులెన్స్‌లో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రి తరలించారు.

వీఓపై ఫిర్యాదు

చిలుకూరు, మార్చి 12: మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన వీఓఏ శీలం కవిత సమభావన సంఘాల సభ్యుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం మండల సమాఖ్య కార్యాలయంలో డీఆర్‌డీఏ అదనపు పీడీ సురేశ్, డీపీఎం లక్ష్మీనారాయణకు పలు సంఘాల సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంఘం నుంచి రూ.లక్ష లోన్ కోసం రూ.1000 డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపించారు. సంఘ బంధం లెక్కలు చెప్పకుండా దాటవేస్తుందని, అడిగిన వారిపై కేసులు పెడతానని బెదిరిస్తుందని అన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోళ్లలోనూ పలు అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎం.విజయనిర్మల, వెంకటమ్మ, నాగమణి, కవిత, రజని, లక్ష్మి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

'హామీలను అమలు చేయాలి'

మేళ్లచెర్వు, మార్చి 12: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించి మాట్లాడారు. మేళ్లచెర్వు ఇందిరమ్మ కాలనీలో నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చింతలపాలెం మండల కార్యదర్శి సుందర మోక్షేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నర్సరీ గేట్ల తొలగింపు

మేళ్లచెర్వు, మార్చి 12: మండల పరిధి వెంకట్రాంపురం గ్రామంలోని వన నర్సరీ గేట్లను మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. అధికారులు స్పందించి గేట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

'ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి'

మునగాల, మార్చి 12: నీళ్లు లేక ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు షక్తక్ సైదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో మండలంలోని రేపాల గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు జానయ్య, సతీశ్, వెంకన్న, వీరయ్య, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

అనంతగిరి, మార్చి 12: మత సామరస్యానికి రంజాన్ ప్రతీక అని, ఉపవాస దీక్షకులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని అమీనాబాద్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను విస్మరించిందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముస్లింలకు రంజాన్ తోఫా అందజేసినట్లు గుర్తు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందు ఇచ్చిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రామినేని పూర్ణచందర్‌రావును అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్‌నాయక్, నాయకులు అష్టల్, వీరయ్య, బోసు, సైదులుగౌడ్, పుల్లయ్యగౌడ్, సైదులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూర్యాపేట మార్కెట్ కమిటీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

సూర్యాపేట టౌన్, మార్చి 12: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం బుధవారం మార్కెట్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. చైర్మన్‌గా కొప్పుల వేణారెడ్డి, వైస్ చైర్మన్‌గా గట్టు శ్రీనివాస్‌తో పాటు డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడుతామని పేర్కొన్నారు. డైరెక్టర్లు ధరావత్ వీరన్ననాయక్, దాసరి తిరుమలరావు, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, గోపగాని వెంకన్న, ఎస్‌కే.అబ్దుల్ కరీం, మాడ్గుల నవీన్‌కుమార్, చెన్నోజు నర్సింహాచారి, దామోదర్‌రెడ్డి, ఆర్తి కేశవులు, ఆవుల పద్మ, ఉప్పల సత్యనారాయణలతో పాటు మార్కెట్ సెక్రటరీ సంతోశ్‌కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, యూడీసీ ఖాసీం పాల్గొన్నారు.

ఇంటి పన్నులు చెల్లించకుంటే ఆస్తులు జప్తు

● అదనపు కలెక్టర్ రాంబాబు

ఆర్ఐలతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట టౌన్, మార్చి 12: సూర్యాపేట మున్సిపాలిటీలో ఇంటి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేసి చట్టం ప్రకారం ఆస్తులను జప్తు చేయాలని, ఇంటి నల్లా కనెక్షన్‌ను శాశ్వతంగా తొలగించాలని అదనపు కలెక్టర్, సూర్యాపేట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి రాంబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో బకాయిల వసూళ